PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 04-12-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 93 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# పీఎంవో.. ఇక సేవాతీర్థ్

## ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాల పేర్లను మార్చారు.



- వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లోని ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలుస్తారు.
- దీనిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు.
- మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2 మరియు సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్ మరియు జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి.
- వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి, ప్రజాస్వామ్య పంథాలో పేర్లు పెడుతున్నట్టు తెలుస్తోంది.

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది.

రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి.

మిగతాది 2లో

# 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!



మిగతాది 2లో

- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కాగా, తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి.
- ఆందోళనల కారణంగా తొలిరోజు లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. రాజ్యసభలోనూ ఇదే అంశంపై విపక్షం పట్టుబట్టి వాకౌట్ చేసింది.
- రెండో రోజు సమావేశాల్లో కూడా విపక్షాలు ఆందోళనకు దిగడంతో, స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు.

# మానవబాంబు అంటూ బెదిరింపు..

## హైదరాబాద్ వస్తోన్న విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్




- అధికారులు అప్రమత్తమై, విమానాన్ని ముంబైకి దారి మళ్లించి అత్యవసరంగా దింపారు.
- విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు.
- ప్రయాణికుల పరిస్థితి: ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు ప్రకటించారు.
- దర్యాప్తు: ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది.

మిగతాది 2లో

## వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల



2 లో

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!



2 లో

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని..

2లో..




- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం రేవంత్ కీలక ప్రసంగం

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు



2 లో

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ



2 లో

# తెలంగాణ రాజ్‌భవన్.. ఇక 'లోక్ భవన్'




హైదరాబాద్: తెలంగాణ రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా మారుస్తూ రాష్ట్రప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌గా మార్చాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వలసవాద వాసనలను తుడిచిపెట్టేందుకు..రాజ్‌భవన్, రాజ్ నివాస్‌ల పేర్లను లోక్‌భవన్, లోక్‌నివాస్‌లుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లకు సూచిస్తూ ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రాసిన లేఖకు అనుగుణంగా చాలా రాష్ట్రాల్లో చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్, తమిళనాడు, గుజరాత్, అస్సాం, కేరళ, త్రిపుర, ఒడిశా రాజ్‌భవన్‌లను లోక్‌భవన్‌లుగా మార్చారు. ఇప్పుడు ఆ జాబితాలో తెలంగాణ కూడా చేరింది.

# ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

## అమిత్ షాకు వివరించిన మంత్రి లోకేశ్

ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు.



# ఫుడ్ పాయిజన్..

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

### ఒకరి పరిస్థితి విషమం

కృష్ణవేణి చౌక్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.



## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!



# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి
లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరిలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళ్తున్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అలాగే వరంగల్ ఎయిర్‌పోర్ట్ శంకుస్థాపన డిసెంబర్‌లో జరుగుతుందని వెల్లడించారు. మరోవైపు రాష్ట్రానికి బుల్లెట్ ట్రైన్ ఎందుకు ఇవ్వడం లేదని మోదీని ప్రశ్నిస్తానని, ఇస్తే.. ప్రజలకి మంచిది, ఇవ్వకపోతే తెలంగాణ ప్రజల రియాక్షన్ బీజేపీ చూస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడుతూ.. రాజకీయాల్లో కాళ్లకు కట్టెలు పెట్టడం సహజం. కానీ అక్కడే ఆగిపోవద్దు, ముందుకు సాగాలని కార్యకర్తలకు హితబోధ చేశారు.తాను సీఎం అయ్యేముందు కొంతమంది పై కోపం ఉన్నా, ఇప్పుడు పనిపై దృష్టి పెట్టి సైలెంట్‌గా ముందుకు సాగుతున్నానని చెప్పారు. కాంగ్రెస్‌లో విభిన్న మనస్తత్వాలు ఉన్నప్పటికీ, మంచి అభిప్రాయం, మంచి ఉద్దేశాలు మాత్రం ఏకంగా ఉండాలని సూచించారు. ఇక చివరలో.. రాహుల్ గాంధీని ప్రధాని చేయాల్సిన బాధ్యత మనదే. నేను సీఎం కావచ్చు, కానీ ఆ పదవులు పొందడం నిజమైన కష్టమే. ఆ విలువ మీకు తెలుసు. అందరం కలిసే పని చేసినప్పుడే కాంగ్రెస్ బలపడుతుందని అన్నారు. టిపిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వైకుంఠ ద్వార దర్శనం.. తొలి 3 రోజులకు 1.76లక్షల టోకెన్లు జారీ



తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్ ద్వారా తితిదే టోకెన్లు కేటాయించింది. వైకుంఠ ఏకాదశి తొలి 3 రోజుల దర్శన టోకెన్ల కోసం 25,72,111 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ-డిప్ ద్వారా 1.76లక్షల టోకెన్లను జారీ చేసినట్టు తితిదే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.

ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 8,71,340 మంది భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. ఈ-డిప్ ద్వారా 57వేల మందికి టోకెన్ల కేటాయింపు

ఈనెల 31న దర్శనానికి 8,52,404 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 64వేల మందికి కేటాయింపు

జనవరి 1న దర్శనానికి 8,48,367 మంది రిజిస్ట్రేషన్.. 55వేల మందికి కేటాయింపు

వైకుంఠ ద్వార దర్శనాల్లో తొలి 3 రోజులు రూ.300 దర్శనం, శ్రీవాణి దర్శనాలు రద్దు

ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా అన్ని రకాల సిఫార్సు దర్శనాలు రద్దు

వైకుంఠ ఏకాదశి రోజున 70వేల మందికి దర్శన ఏర్పాట్లు చేసిన తితిదే

గంటకు 4,300 మందికి దర్శనం చేయించేందుకు ఏర్పాట్లు

ఈనెల 30న (వైకుంఠ ఏకాదశి) 20 గంటల దర్శన సమయం

ఈనెల 30న సామాన్యులకు 15.15 గంటలు, వీఐపీలకు 4.45 గంటలు కేటాయింపు

# వైకాపా హయాంలో ఒక్క తట్ట మట్టి వేశారా?: నిమ్మల

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: వైకాపా ప్రభుత్వంలో ఒక్క తట్ట మట్టి కూడా వేసిన పాపాన పోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. రాయలసీమ జీవనాడి హంద్రీనీవాకు ఐదేళ్ల జగన్ పాలనలో చేసిందేమీ లేదని అన్నారు. మంగళగిరిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలి ఏడాదిలోనే హంద్రీనీవాకు రూ.3,869 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు. " ఐదేళ్లలో మీరు చేయలేని పనిని ఒక్క ఏడాదిలో మేం చేశాం. మండు వేసవిలోనూ రాయలసీమలో జలాశయాలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. రాయలసీమ బిడ్డలు పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు" అని అన్నారు.

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

# ఫుడ్ పాయిజన్..

## 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

మొదటి పేజీ తరువాయి

వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇవాళ ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## అమరావతిలో రెండో విడత భూసమీకరణకు ఆదేశాలు.. సీఆర్డీఏకు బాధ్యతలు!

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, ఎసైన్డ్ భూమి సమీకరణ బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెద్దమద్దూరులో 1,018 ఎకరాల పట్టా, యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాల పట్టా, 46 ఎకరాల అసైన్డ్ భూమి.. కర్లపూడి లేమల్లెలో 2,603 ఎకరాల పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని హరిశ్చంద్రపురంలో 1,448.09 ఎకరాల పట్టా, 2.29 ఎకరాల అసైన్డ్, పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా మరో గ్రామం కలిపి మొత్తం 7 గ్రామాల్లో 16,562.52 ఎకరాల పట్టా భూములు, 104.01 ఎకరాల అసైన్డ్‌భూముల్ని సమీకరించాలని సీఆర్డీఏ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ భూసమీకరణలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి కూడా ఉంది.

## ఏపీలో 'మొంథా' నష్టం రూ.6,352 కోట్లు..

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఏపీలో మొంథా తుపాను కారణంగా రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి నివేదిక అందజేశారు. పార్లమెంట్ హాల్‌లోని అమిత్ షా ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో లోకేశ్, అనితతోపాటు తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మొంథా తుపాను వల్ల ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. మొత్తం 3,109 గ్రామాలు తుపాను వల్ల ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా ఏపీ ప్రభుత్వం తరఫున రూ.3 వేలు అందించామని చెప్పారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, రోడ్లు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1302 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వివరించారు. మొత్తం రూ.6,352 కోట్ల నష్టంలో ఎన్డీఆర్ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం రూ.902 కోట్లు అవసరమన్నారు. తుపాను నష్టంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపిందని అమిత్ షాకు లోకేశ్ తెలిపారు. అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిశారు. మొంథా తుపాను నష్టంపై నివేదిక అందజేశారు. పరిహారం త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### రూ.4.14కోట్ల బీమా సొమ్ము కోసం అన్నను చంపిన తమ్ముడు

ఇదో కిరాతకుడైన తమ్ముడి దురాఘతం. చేసిన అప్పులు తీర్చడానికి సొంత అన్ననే అంతమొందించిన దారుణ ఘటన కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో జరిగింది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడించిన వివరాల మేరకు రామడుగు మండల కేంద్రానికి చెందిన మామిడి నరేశ్ మూడేళ్ల క్రితం రెండు టిప్పర్‌లు కొనుగోలు చేశాడు. వాటిని అద్దెకిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో.. కొన్నాళ్లుగా వ్యాపారం సరిగ్గా సాగకపోవడంతో అప్పులు చేశాడు. నెలనెలా ఈఎంఐలు చెల్లించడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాడు. తెలిసినవారి దగ్గర అప్పులు చేశాడు. దీంతోపాటు షేర్ మార్కెట్లోనూ పెట్టుబడి పెట్టి నష్టపోయాడు. ఇలా రూ.1.50 కోట్ల వరకు ఇతరులకు బాకీ పడ్డాడు. అప్పుల బాధలు అధికమవడంతో.. తనతోపాటు ఇంట్లోనే ఉంటున్న అవివాహితుడైన అన్న మామిడి వెంకటేశ్(37)ను చంపాలని ప్రణాళిక రూపొందించుకున్నాడు. మానసికంగా పరిపక్వత లేని అన్నను ప్రణాళిక ప్రకారం హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని విఫలమై పోలీసులకు చిక్కాడు.

బీమా ప్రీమియం చెల్లించి..

తన అప్పులు తీర్చడానికి మానసికంగా సరిగాలేని అన్న ప్రాణాల్నే పణంగా పెట్టాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం రెండు నెలల కిందటి నుంచి అన్న వెంకటేశ్ పేరుపైన నాలుగు ప్రైవేటు బీమా సంస్థలతోపాటు ప్రభుత్వ బీమా సంస్థల నుంచి వేర్వేరుగా రూ.4.14కోట్లకు బీమా పాలసీలు తీసుకున్నాడు. ఇందుకు సంబంధించిన ప్రీమియాన్ని చెల్లించాడు. అయితే అదను చూసి అన్నను చంపాలని చూస్తున్నాడు. ఈ క్రమంలోనే నముండ్ల రాకేశ్ అనే వ్యక్తి తనకు చెల్లించాల్సిన రూ.7లక్షల కోసం నరేశ్‌పైన ఒత్తిడి పెంచాడు. దీంతో తన అన్నని ప్రణాళిక ప్రకారం చంపుతున్నానని సహకరిస్తే ఇవ్వాల్సిన రూ.7లక్షలకు అదనంగా రూ.13లక్షలు కలిపి ఇస్తానని రాకేశ్‌ను ఒప్పించాడు. అన్న వెంకటేశ్ పేరిట కోట్లాది రూపాయల బీమా సొమ్మువస్తుందని, ఆ డబ్బు ఇస్తానని చెప్పి.. ఇందుకోసం రోడ్డు ప్రమాదంలో అన్నను చంపుదామని నిర్ణయించుకున్నారు.

# పీఎంవో.. ఇక సేవాతీర్థ్

మొదటి పేజీ తరువాయి

వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్టు సమాచారం.

భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..

సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2, సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం.. 9న లోక్‌సభలో డిబేట్!

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు.పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది.

**భాజపా తరఫున 'సోనియా గాంధీ'.. కేరళ స్థానిక ఎన్నికల్లో విచిత్రం..రో**

రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.

## మానవబాంబు అంటూ బెదిరింపు..

మొదటి పేజీ తరువాయి

మానవబాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కువైట్ నుంచి హైదరాబాద్ వస్తోన్న విమానంలో ఈ భయానక ఘటన చోటుచేసుకుంది. దాంతో అధికారులు విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.కువైట్ నుంచి వస్తోన్న ఇండిగో విమానం మంగళవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిఉంది. అది రావడానికి ముందు హైదరాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విమానంలో మానవబాంబు ఉందని ఆ మెయిల్ పంపిన దుండగులు బెదిరించారు. దాంతో అప్రమత్తమైన అధికారులు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విమానాన్ని దారి మళ్లించి, ముంబయిలో అత్యవసరంగా దింపారు. తర్వాత విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

## పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి: చంద్రబాబు

అమరావతి: విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. "విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్థం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటినీ జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జెఎస్‌డబ్ల్యూ డ్రోన్ కంపెనీ ఏర్పాటుకు పార్థ జిందాల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు (%ాతీఅఎష్ణుతీఝుఎబ%) మాట్లాడుతూ..రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటీతో మహేశ్వరంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. అనేక రాష్ట్రాలు ఆహ్వానించినప్పటికీ జేఎస్‌డబ్ల్యూ సంస్థ తెలంగాణను ఎంచుకోవడం రాష్ట్ర పారిశ్రామిక విధానం బలాన్ని చాటుతుందని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు.

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మన అప్రమత్తతే సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుతుందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలపై అవగాహనకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు. అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశవ్యాప్తంగా గతేడాది సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో తగ్గాయని చెప్పారు.

# ఫుడ్‌ఫెస్టివల్‌లో వంటకాల రుచులు అమోఘం..

**- విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంచుకోవాలి..**
**- మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి..!**

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఫుడ్‌ఫెస్టివల్ లో ప్రదర్శించిన వంటకాలు ఘుమఘుమలాడే అమోఘమైన రుచికరంగా ఉన్నాయని విద్యార్థులు విద్యతో పాటుగా విజ్ఞానాన్ని పెంపొందించుకుని కన్నవారికి పాఠశాలకు గౌరవాన్నీ తీసుకరావాలని సిద్ధిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారము స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు ముఖ్య అతిథిగా సిద్ధిపేట అర్బన్ విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన వంటకాలను రుచి చూసి వారిని మెచ్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పాఠశాలల్లో విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. అలాగే విద్యార్థులకు పోషక పదార్థాల గురించి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు




పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఇప్పలపల్లి హరికిషన్ మాట్లాడుతూ దాదాపుగా 100 రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత, హేమలత, రేఖ, రజిత, రేవతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌసాన్ హక్కుల కోసం మహా ధర్నా
## వాగ్దానాల అమలు కోరిన సూఫీ ఉలమా కౌన్సిల్



మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 03
హైదరాబాద్

ఆల్ ఇండియా సూఫీ ఉలమా కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో బుధవారం భారీ మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి, మెదక్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మౌలానాలు, సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మౌసాన్‌ల హక్కులు, భత్యాల పెంపు, ప్రభుత్వ వాగ్దానాల అమలు - ఈ ధర్నాకు ప్రధాన ఉద్దేశాలుగా నిర్వాహకులు పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి మౌసాన్‌కు రూ. 4,000 నుండి రూ. 5,000 వరకు భత్యం ప్రకటించి అమలు చేసిన విషయాన్ని నేతలు గుర్తుచేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో మౌసాన్‌లకు నెలకు రూ. 12,000 భత్యం అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచినా ఆ వాగ్దానాలపై ఎటువంటి పురోగతి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మౌసాన్ సమాజం డిమాండ్ చేస్తున్నది ఒక్కటే- ఎన్నికల హామీలను అమలు చేసి, తమ జీవనోపాధికి అవసరమైన భత్యాలను తక్షణం అందించాలని. ఇందిరా పార్క్‌లో ప్రతిధ్వనించిన ఈ మహా ధర్నా స్వరం ప్రభుత్వ దృష్టికి చేరి, త్వరిత చర్యలు తీసుకుంటారని సూఫీ ఉలమా కౌన్సిల్ నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన ఏళ్ల బాల్ రెడ్డి

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 03
ముస్తాబాద్

ఈ కార్యక్రమంలో తన మద్దతుదారులతో సింగిల్ విండో చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి మాజీ సర్పంచులు మట్ట రమణ రెడ్డి ఓరుగంటి తిరుపతి మాజీ ఎంపీటీసీలు కుక్కల దేవేందర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ గుండెల్ని శ్రీనివాస్ గౌడ్ గజ్జల రాజు దుబ్బాక స్వేచ్ఛ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగుల రాజేశం షీల ప్రశాంత్ ముచ్చిడి బాల్రెడ్డి అనిల్ రెడ్డి మహేందర్ రెడ్డి మిరుదొడ్డి భాను ఎదునూరు భాను తలారి నర్సింలు మచ్చ కొమురయ్య సద్ది మధు రెడ్డి పార్థ సారధి పంతులు మట్ట రాణి యువజన నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏళ్ల బాల్రెడ్డి మాట్లాడుతూ ముస్తాబాద్ బిడ్డగా నాకు సర్పంచికి అవకాశం వచ్చినందున మీరు దయచేసి మంచి మెజార్టీతో గెలిపించి నాకు సహకరించగలరు మేజర్ గ్రామపంచాయతీకి గౌరవ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శీనన్న మరియు విప్పు ఆది శ్రీనన్న మరియు మన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న ఆధ్వర్యంలో మన



ముస్తాబాద్ అభివృద్ధి చేస్తానని దీనికి మీరు నాకు సహకరించగలరని ఈ సందర్భంగా మీకు మనవి చేయుచున్నాను కావున మీరు నన్ను మీ బిడ్డగా ఆశీర్వదించగలరని కోరుచున్నాను.

# రత్నంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గురిజాల శ్రీధర్

**- గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గురిజాల శ్రీధర్ విజ్ఞప్తి**

మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 03
సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం రత్నంపేట గ్రామపంచాయతీగా గ్రామ నివాసి అయినటువంటి గురిజాల శ్రీధర్ నేను ఈ నెల రెండవ తేదీన గ్రామపంచాయతీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది.. రత్నంపేట గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని, గ్రామ అభివృద్ధిలో నిజాయితీగా పని చేసే నాలాంటి వాళ్లకు అవకాశం ఇవ్వాలని నిరంతరం ప్రజాసమస్యలేంగా అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సై పోరాటం చేసే పేరున్న వ్యక్తిగా సుపరిచిత వ్యక్తిని మీ అందరికీ తెలుసు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వ దృష్టి తీసుకుని వెళ్లే విధంగా, గ్రామ అభివృద్ధికి నిజాయితీగా తోడ్పాటున అందించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీకివచ్చే ఆర్థిక సంఘం నిధులకు జవాబు ద రితనంగా ఉండి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరుగుతుంది. ఒక్క అవకాశం కల్పించి నన్ను గెలిపించాలని మరొక్కసారి మీ శ్రేయోభిలాషి గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

# దేశంలోనే తొలిసారిగా రెఫరెండం..
## మట్టిమనిషి విజయభేరి



మట్టి మనిషిగా సుపరిచితులైన మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన వేనేపల్లి పాండురంగారావు గ్రామంలో సర్పంచిగా ఎన్నికైన రెండున్నరేళ్ల తర్వాత దేశంలోనే తొలిసారిగా ప్రజాభిప్రాయసేకరణ(రెఫరెండం) ఏర్పాటు చేసి మళ్లీ విజయం సాధించారు. పాండురంగారావు విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉండేవారు. దీంతో గ్రామస్థులు సర్పంచిగా పోటీలో నిలవాలని కోరడంతో 2001లో బరిలో నిలిచారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తన జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా మసీదు ఆవరణలో మొక్క నాటిన మహమ్మద్ సమీర్..
జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలోనీ మసీదు ఆవరణలో మొక్క నాటిన మహమ్మద్ సమీర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆదర్శంగా తీసుకొని నా జన్మదినం పురస్కరించుకొని నా స్నేహితులతో కలిసి మసీదు ఆవరణలో మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు భవిష్యత్తును అందించాలని కోరుకుంటాను. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, మహ్మద్ రఫీ, మండల శ్రీనివాస్, వివేక్, తిరుపతి, ఉయ్యాల నవీన్, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్‌ఫెస్టివల్‌లో వంటకాల రుచులు అమోఘం..

మేకార్తి దినపత్రిక నవంబర్ 03
సిద్ధిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

**- విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంచుకోవాలి..**
**- మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి**




ఫుడ్‌ఫెస్టివల్ లో ప్రదర్శించిన వంటకాలు ఘుమఘుమలాడే అమోఘమైన రుచికరంగా ఉన్నాయని విద్యార్థులు విద్యతో పాటుగా విజ్ఞానాన్ని పెంపొందించుకుని కన్నవారికి పాఠశాలకు గౌరవాన్నీ తీసుకరావాలని సిద్ధిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారము స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు ముఖ్య అతిథిగా సిద్ధిపేట అర్బన్ విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి గారు వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు ప్రదర్శించిన వంటకాలను రుచి చూసి వారిని మెచ్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పాఠశాలల్లో విద్యతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయం అన్నారు. అలాగే విద్యార్థులకు పోషక పదార్థాల గురించి ఆరోగ్యం గురించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఇప్పలపల్లి హరికిషన్ మాట్లాడుతూ దాదాపుగా 100 రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత, హేమలత, రేఖ, రజిత, రేవతి విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపై పోటీకి దిగిన కూతురు

**- ఇద్దరికీ ప్రధాన పార్టీల మద్దతు.**



మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03
సిద్ధిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జగిత్యాల జిల్లాతెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకుంటున్నాయి. తిమ్మయ్య పల్లెలో సర్పంచ్ పదవికి తల్లీ,కూతురు ఎదురెదురుగా బరిలో దిగడంతో పోరు రసవత్తరంగా మారింది. బీసీ మహిళ రిజర్వేషన్ రావడంతో తల్లి గంగవ్వ, ఆమె కూతురు సుమలత ఇద్దరూ పోటీకి సై అన్నారు. ఎన్నికల్లో బంధుత్వాన్నీ కూడా పట్టించుకోవడం లేదు. వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. పంచాయితీ ఎన్నికల్లో అన్నాతమ్ముళ్లు, బావామరుదులు. వేరు వేరు పార్టీల మద్దతులో తలపడటం ఇప్పటివరకు చూశాం. దీంతో పోరు రసవత్తరంగా మారింది. మరి తల్లి గెలుస్తుందా? కూతురు గెలుస్తుందా? అన్న చర్చ గ్రామస్థుల్లో నడుస్తోంది.

# వెన్నెముక దివ్యాంగుడు సాటి వెన్నెముక బాధితుడికి అందించిన సహాయం




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

హమాలీ కూలీ చేస్తూ జీవనాన్ని సాగిస్తూ రోజులు గడుపే జంగస్వామి గత 12 ఏళ్ల క్రింద బిల్డింగ్ మీద నుండి కిందపడి వెన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడు.కడవేర్గు గ్రామం పేద కుటుంబానికి చెందిన స్వామి కి ఇంటి వద్ద వీల్ చైర్ లేక ఇంట్లో నుండి బయటికి వెళ్లలేక ఇంట్లోనే కుమిలిపోతుండడంతో,తన ద్వారానే విషయాన్ని తెలుసుకున్న వెన్నెముక బాధితుడు, %ూజ×ూ% (స్పైనల్ కార్డ్ ఇంజురిన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) సంఘం సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ తుమ్మలపల్లి అనిల్ వెంటనే గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుతో మాట్లాడి జంగ స్వామికి ఫోర్ జా వీల్ చైర్ ను అందించి మానవత్వాన్ని చాటుకుని జంగస్వామికి వీల్ చైర్ లేని లోటును తీర్చాడు.అనంతరం కుటుంబ సభ్యులు గంగా ఫౌండేషన్ లీడర్ శ్రీధర్ బాబుకు,తుమ్మలపల్లి అనిల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం

**– దొరికిన సొమ్మును అప్పగించిన విద్యార్థులు..**




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

హన్మకొండ నగరంలోని పెగడపల్లి డబ్బాలు జంక్షన్ లో నిజాయితీకి ప్రతీకగా ఇద్దరు విద్యార్థులు నిలిచారు.ఏకశిల ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూజిత, లిథివిక్ అనే బాలబాలికలు తాము బడికి వెళ్లే ప్రాంతములోని రహదారిపై రూ. 400 నగదును గుర్తించారు.ఆ మొత్తాన్ని ఏమాత్రం ఆలోచించకుండా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రమేష్ గంగాధర్ కు అప్పగించారు.డబ్బు చిన్నదైనా, పెద్దదైనా నిజాయితీగా ఉండడమే ముఖ్యమని గుర్తించిన విద్యార్థులధర్మాన్నికానిస్టేబుల్ అభినందించారు.విద్యార్థులు అప్పగించిన సొమ్మును పోలీసు స్టేషన్లో జమ చేస్తానని ఆయన తెలిపారు.విద్యార్థులు పూజిత, లిథివిక్ల నిజాయితీని అందరూ ప్రశంసిస్తున్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్





**మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3**
**గంభీరావుపేట మండల రిపోర్టర్**

గ్రామ పంచాయతీ మూడో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. కేజీ టూ పీజీ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో తరగతి గదిలో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం మెనూపై ఆరా తీశారు.కార్యక్రమంలో తహసీల్దార్ మారుతి రెడ్డి, ఇంచార్జి ఎంపీడీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రి అమీషా తో బీసీ ల సమస్యలను చర్చించిన ఆర్ కృష్ణయ్య

**మేకార్తి దినపత్రిక , డిసెంబర్ 03 హైదరాబాద్**

బీసీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హోం శాఖ మంత్రి అమీషాను పార్లమెంట్ చాంబర్లో కలిసి బీసీల సమస్యలపై అరగంటకు పైగా చర్చలు జరిపారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో జరుగుతున్న స్థానిక సంస్థల బీసీ ఉద్యమం పైన చర్చించారు బీసీల జనాభా ప్రకారం విద్య ఉద్యోగం స్థానిక సంస్థల్లో, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కృష్ణయ్య హోంమంత్రి అమిత్ షా ను కోరారు 17 డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు.



పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు.

**కేంద్ర హోం శాఖ మంత్రి హామీ**

జనాభా లెక్కలు రాగానే కులాల వారి వివరాలు తెలుస్తాయి అప్పుడు రిజర్వేషన్ల సమస్యలను శాశ్వత పరిష్కారం లభిస్తుందని హోం మంత్రి అన్నారు. బిసి లకు న్యాయం చేయడంలో బీజేపీ ముందుంటుందని కులాల వారి లెక్కలు తీయడానికి గత ప్రభుత్వాలు ముందుకు రాలేదని ప్రభుత్వం కులాల వారి లెక్కలు చేయడానికి చరిత్రత్మకమైనదని లెక్కలు రాంగానే నిర్ణయం తీసుకుందామని అన్నారు.
బీసీ డిమాండ్ల పై హోం మంత్రి అమీత్ షా హామీ ఇచ్చారు.

# రూ. 262.78 కోట్లతో హుస్నాబాద్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



**శంకుస్థాపన వివరాలు:**

రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్లో ఏర్పాటుకు శంకుస్థాపన రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన రూ. 8.60 కోట్లతో యూనిట్ ఆఫీస్ శంకుస్థాపన.రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్– కొత్తపల్లి ప్యాకేజీ–1 లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన.రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్– అక్కన్నపేట 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**– రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని**
**– పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్**
**– హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 03**
**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా



నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూలి గ్రామ పంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మేర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 6 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, నోడల్ అధికారి నవీన్, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలి

**– త్వరలో యూడీఐడీ కేంద్రం సేవలు అందుబాటులోకి..**
**– ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**– ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం**
**– ఆటల పోటీల నిర్వహణ..**
**– బ్యాంక్ లింకేజ్ రుణాల అందజేత**

**మేకార్తి దినపత్రిక, డిసెంబర్ 03**
**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

దివ్యాంగులు ఆత్మస్థైర్యం తో ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీల కార్యక్రమం బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని, ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దివ్యాంగులు అందరితో పాటు చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సెర్ప్ ఆధ్వర్యంలో త్వరలో యూడీఐడీ కేంద్రం అందుబాటులోకి రానున్నదని తెలిపారు. దానిలో పూర్తిస్థాయిలో సేవలు అందుతాయని పేర్కొన్నారు. డే కేర్ సెంటర్ సేవలు సైతం త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. రెగ్యులర్ గా శిబిరాలు నిర్వహిస్తూ అలింకో ద్వారా సహాయ ఉపకరణాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీ లక్ష్మీ వికలాంగుల సంఘానికి ఎస్ బీ ఐ ఆధ్వర్యంలో రూ. 8 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణం పత్రాన్ని ఆ సంఘం బాధ్యులకు ఇంచార్జి కలెక్టర్





అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులను సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తు తు మంత్రంగాగుంతలు పూడ్చేపనులు,,!!

**- కంకర రాళ్లు పోసి వదిలేసెను,,**
**- ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ ప్యాచ్ వర్కు చేసె,,**
**- నిధులు దుర్వినియెగం చేసెను**



**మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3**
తు తు మంత్రంగా చిప్స్ పోసివదిలేసెను ఈ తతంగం పనులు కాటాపురం రోడ్డుకు చేసి వదిలేసెను అధికారులు దృష్టిపెట్టి చివాట్లు పెట్టిడంతొ సర్ధుకున్నట్లు తెల్సిందీ తాడ్వాయి నుంచి కాటాపురం వేల్లేరోడుకు గుట్టమూల వద్ద, గంగారం ఎస్టికాలనీకి వెల్లెదారి సమీపంలొ, నీళ్లవాగుకు పర్లాంగు దూరంలో గుంతలు పడ్డాయి గత ఏడాది కుండపోతగా కురిసిన వర్షాలకు వరదతొ రోడ్డు కొట్టటుకు పోయింది ఆ కందకాలు మరమ్మత్తులు చేయకుండా వదిలేశారు. ఆదేవిధంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు, పలుదపాలుగా రైతులు,ప్రజలు అధికారుల దృష్టికితీసుకెల్లారు అయినప్పటుకి పట్టించు కోవడం లెదు ఈ కందకాలలొ రెండురోజుల కిందట ఆర్ అండ్ బి శాఖ ద్వార పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గుంతల్లొ చిప్స్ పోసినట్లు తెల్సింది ఈ గుంతల్లొ చిప్స్ పోసివదిలేశారనె ఆరోపనలు వస్తున్నాయి పోసిన చిప్స్ కుడా క్యూరింగ్ గాని చదును గాని చేసిన దాకలాలు లేవు,పనులు సక్రమంగా చేయకపోవడం ఎంతనిర్లక్షంగా ఉందొ తెలుస్తుందంటున్నారు మరమ్మత్తు పనుల పేరుతొ కాంట్రాక్టర్లు నాణ్యతలేని పనులుచేస్తున్నారు నిధులు దుర్వినియేగమె తప్పచేసెదేమి లేదంటున్నారు గుంతలు పూడ్చినపనులను కూడ అధికారులు ఇప్పటికి పరశీంచలేదు, తాడ్వాయి నుంచి కాటాపురం రోడ్డునె కాకుండా వేరెప్రాంతాలలోరోడ్డుపై గుంతలు పడితె కూడ ఇటువంటి పనులు చేసినట్లు తెల్సిందంటున్నారు. గుంతల్లొ చిప్స్ పోయడం తొ భైకులు ఆటోలు వెల్లుతున్న క్రమంలొ అదుపు తప్పిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి,

# కాకతీయ యూనివర్సిటీ విద్యా సమస్యలు ఎప్పుడు పరిష్కారం?

**- నిరర్థక జీవోలపై రిజిస్ట్రార్ దృష్టి ఎందుకు?**
**- ఎల్తూరి సాయికుమార్**




**మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3**
కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను పక్కనపెట్టి, నాన్-ఇష్యూలపై అర్ధరాత్రి జీవోలు జారీ చేసే ధోరణిని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ తీవ్రంగా విమర్శించారు. సమావేశంలో మాట్లాడుతూ ఆయన తెలిపారుడిగ్రీ, ఫార్మసీ విద్యార్థులపై అమలు చేస్తున్న డిటెన్షన్ విధానాన్ని ఎత్తివేయాలని, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని, అలాగే సరైన సమయంలో ఫలితాలు విడుదల చేయాలని సంవత్సరాలుగా విద్యార్థులు చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోని యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు అసలు ప్రయోజనం లేని అంశాలపై అకస్మాత్తుగా జీవోలు జారీ చేయడం ఆశ్చర్యకరం అని అన్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబడుతూ సాయికుమార్ చెప్పార్ను డిపార్ట్మెంట్లలో ప్రొఫెసర్లు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా స్పందన లేదు.
- కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీలో మహిళా మరుగుదొడ్లలో నీరు లేక రోజూ విద్యార్థినులు కష్టాలు పడుతున్నా ఎలాంటి చర్య లేదు.
- కామన్ మెస్‌లో నిన్న కుల్లిన టమాటాలు, పాడైన బీరకాయలు వడ్డించిన ఘటనపై కూడా అధికారులు నిశ్శబ్దం పాటించడం బాధాకరం. అటువంటి ప్రధాన సమస్యలపై స్పందించని అధికారులు, విద్యార్థులపై మాత్రం ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన విమర్శించారు. "విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి గానీ, అర్ధరాత్రి జీవోలు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేయడం యూనివర్సిటీకి శోభించదు" అని సాయికుమార్ హితవు పలికారు. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్.ఎస.యు అధ్యక్షుడు మోజెస్, చెట్టుపల్లి శివకుమార్, విష్ణు, ఆనంద్, భాస్కర్, సతీష్, సుఖేష్, అవినాష్, శ్రావణ్, అజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేషంను
## పరామర్శించిన రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



**మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3**
నర్సంపేట పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్ష్మి నర్సమ్మ ఇటీవల పరమపదించగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ దివంగత లక్ష్మీనరసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మల్లేశం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అమ్మగారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడు ఆ కుటుంబానికి బాధను భరించగల ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆకారపు లక్ష్మి నర్సమ్మ చేసిన సేవలు,మానవ విలువలు, కుటుంబంపై చూపిన మార్గదర్శకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి పోతాయని లక్ష్మి నర్సమ్మ కు ఘనమైన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా,,సంఘాని మల్లేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బీమగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు,బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్ , ఫైన్ కుమార్ యాదవ్,జిల్లా బీసీ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు ఓర్సు సాంబయ్య, లక్కుర్స్ రమేష్, చిలువేరు కొమ్మాలు,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,చెన్నారావుపేట మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ నాయకులు పంజాల రాజు, దుగ్గొండి మండల నాయకులు నన్నే రాజు,కొలిపాక సుధాకర్,దండు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 3న హైదరాబాద్ లో జర్నలిస్టుల మహా ధర్నా

**- టీయూడబ్ల్యూజే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలీ...**
**- మహాధర్నాను విజయవంతం చేయండి- మారుపాక అనిల్ కుమార్**



**మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3**
జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్ అలీ,జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ ల పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాకం సుమన్, ఏనుగుల మహేందర్, కొయ్యడ రాజయ్య, కముటం పర్శరాం, కందారం ఆంజనేయులు, గుండ రవిందర్, బండారి శ్రీనివాస్, కాసుపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు...

# అక్రమంగా మట్టిని విక్రయించిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించిన సిద్దిపేట 3 టౌన్ పోలీస్




**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
మిట్టపల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెం. 172 నుండి మందపల్లి గ్రామనికి చెందిన పన్యాల గాంధీ రెడ్డి మరియు కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలించి నష్టం కల్గించినారని మిట్టపల్లి గ్రామ పరిపాలన అధికారి మహేష్ గత నెల 22 నాడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి మందపల్లి గ్రామనికి చెందిన గాంధీ రెడ్డి, వంశీ కృష్ణారెడ్డి, పన్యాల రాజవెంకట్ రెడ్డి, గోనేపల్లి గ్రామనికి చెందిన శివరాత్రి రాజు, యాదగిరి, వెంకటేశం లతో కలిసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా దొంగతనంగా, అక్రమంగా మట్టిని హిటాచి, టిప్పర్ల ద్వారా ప్రైవేట్ కంపెనీలకు విక్రయించి డబ్బులు సంపాదించినారని పరిశోదనలో తెలీనందున నిందితులలో ఒక్కడైన పన్యాల గాంధీ రెడ్డిని అరెస్ట్ చేసి తదుపరి న్యాయపరమైన చర్యల కోసం కోర్టుకు తరలించడం జరిగిందని సిద్ధిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

# టీ ఆర్ ఎస్ ఎం ఏ సిద్దిపేట కార్యవర్గ ప్రమాణ స్వీకారం.



**మేకార్తి దినపత్రిక డిసెంబర్ 03**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**
టి ఆర్ ఎస్ ఎం ఏ సిద్దిపేట జిల్లాలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులుగా ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి , కార్యదర్శిగా గోపు ఇన్నారెడ్డి , కోశాధికారిగా తవుట రామాంజనేయులు , వర్కింగ్ ప్రెసిడెంట్గా కదిరే రవి మరియు జిల్లా స్పోక్స్ పర్సన్ గా రేపాక భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రేస్మా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి మరియు స్టేట్ ట్రెజరర్ పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి , ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్ కొమురయ్య పాత జిల్లా కమిటీ మరియు సిద్దిపేట జిల్లాలో గల అన్ని మండలాల యొక్క రెస్పాండెంట్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలాన్లపై 100% డిస్కౌంట్!



**మేకార్తి దినపత్రిక, :డిసెంబర్ 03 హైదరాబాద్**
మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయా..? ఆ మొత్తాన్ని చెల్లించడానికి రాయితీ కోసం ఎదురు చూస్తున్నారా..? అయితే.. ఇది మీకు నిజంగా శుభవార్త. డిసెంబర్ రెండో వారంలో.. సరిగ్గా డిసెంబర్ 13న జరగబోయే దేశవ్యాప్త లోక్ అదాలత్‌లో మీ పాత ట్రాఫిక్ చలాన్లను 50 శాతం నుంచి 100 శాతం వరకు రాయితీతో (డిస్కౌంట్‌తో) క్లియర్ చేసుకునే అద్భుత అవకాశం లభించింది. ఈ లోక్ అదాలత్ ద్వారా చలాన్‌లను సెటిల్ చేసుకోవడం వలన.. మీపై ఉన్న కేసు పూర్తిగా క్లోజ్ అవుతుంది. భవిష్యత్తులో మళ్లీ ఆ చలాన్లకు సంబంధించి కోర్టు విచారణ ఉండదు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ పర్యవేక్షణలో ఈ లోక్ అదాలత్ లను నిర్వహిస్తారు. చిన్నపాటి ట్రాఫిక్ ఉల్లంఘనలను ఇక్కడ పరిష్కరిస్తారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో 11 రాష్ట్రాలతో పాటు తెలంగాణలో కూడా భాగమవుతోంది.రాయితీకి అర్హత ఉన్న ట్రాఫిక్ ఉల్లంఘనలు చిన్నపాటి ఉల్లంఘనలు, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పాత ఈ-చలాన్లను ఈ లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకోవచ్చు. వాటిలో ముఖ్యంగా.. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సీట్‌బెల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం,రెడ్ సిగ్నల్ జంప్ చేయడ

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

**- సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలి**
**- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్**

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
ఈనెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.
నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన యుత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా,వైద్యం,రోడ్లు,త్రాగునీరు,సాగునీరు , మరియు పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికీ 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల శంకుస్థాపన పనులను ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని రాష్ట్రంలోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను మన నియోజకవర్గంలో గెలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా చాటే బాధ్యత ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడిపై ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్,వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కేషఫిక్,నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్,చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్,ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్,మహమ్మద్ సల్మాన్,దేశి సాయిపటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, మంచాల హరీష్,గద్ద నిఖిల్, అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా సోయం.సత్యవతి నామినేషన్ ధాఖలు....

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
నామినేషన్ కార్యక్రమం లో పాల్గొన్నా అశ్వరావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం , సోయం. రాజాబాబు దమ్మపేట మండలం జెమేధార్ బంజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా సోయం సత్యవతి , నామినేషన్ వేసి రిటర్నింగ్ ఆఫీసర్ అధికారికి నామినేషన్ ధాఖలుబి ఆర్ ఎస్ చెసారు.ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం, దమ్మపేట మండలం బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోయం రాజబాబు గార్లు పాల్గొన్నారు



## బీ ఆర్ఎస్ . పార్టీ బలపరిచిన,ముద్దిన వెంకట నరసమ్మ, (బీ.స్.సి., టీ.టీ.సి.)జమ్మిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచి గా నామినేషన్

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3



జుజ్జూరు వెంకన్నబాబు మండల బీ ఆర్ ఎస్, పార్టీ అధ్యక్షుడు, ,కాసాని చంద్రమోహన్ మండల బీ ఆర్ఎస్, పార్టీ నాయకుడు, సున్నం నాగమణి మాజీ జడ్పిటిసి ఆధ్వర్యంలో జమ్మిగూడెం లోబీ ఆర్ ఎస్, పార్టీ కార్యకర్తలు అందరూ బారీ ఎత్తున ర్యాలీ గా వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో, ముద్దిన వెంకట నరసమ్మ, ను సర్పంచి గా నామినేషన్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వగ్గెల పూజ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి మాజీ ఎంపీ పి మోహన్ రెడ్డి సూరిబాబు రాజు చంటి మోహన్ వెంకన్న జమ్మిగూడెం గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భానోజీపేట ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన, డాక్టర్ సాంబశివరావు

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3




కూస సుదర్శన్ నర్సంపేట మండలం భానోజీపేట ఆధ్వర్యంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహిస్తున్న కిశోరే రక్ష ప్రోగ్రామ్ ను మైనార్టీ స్కూలు నర్సంపేటలో వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేసినారు పిల్లలకు జరుగుతున్న వైద్య పరీక్షలను పరిశీలించి తగిన సూచనలను వైద్య సిబ్బందికి సూచించారు అదే విధంగా హాస్టల్లో పిల్లలకు సరఫరా చేస్తున్న భోజన పదార్థాల గూర్చి తెలుసుకొని మెనూ ప్రకారము భోజనాలను పిల్లలకు సుచి శుభ్రతగా అందించవలసిందిగా ప్రిన్సిపాల్ ను ఆదేశించినారు

## గంజాయి పండించి మరియు అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులు పైన కేసు నమోదు

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జైత్పూర్ గ్రామ శివారు లో పత్తి చేనులలో గంజాయి పండించిన ముగ్గురు వ్యక్తులు 1: బోర్కుటే సుభాష్ తం. లక్ష్మణ్, వయసు 40 సం. లు, కులం అరే, వృత్తి వ్యవసాయం, ని. జైత్పూర్ గ్రామము వాంకిడి మండలము 2.గుర్నులే సురేష్, తం. వాగు, వయసు 40 సం. లు. కులం బారే, వృత్తి వ్యవసాయం, ని. ఆగర్వాడ గ్రామము, కెరమెరి మండలము ప్రస్తుతము జైత్పూర్ గ్రామము వాంకిడి మండలము 3.ఆత్రం భీము, తం. లింగు వయసు 58 సం. లు. కులం కోలామ్, ని. బుధలఘాట్ గ్రామము, ఆసిఫాబాద్ వద్ద నుండి 16 గంజాయి మొక్కల్ని మరియు 2.6 కిలోల ఎండు గంజాయిని స్వాదినపరుచుకున్నాము. వీటి విలువ అందాజ రూ 2, 25, 000/-. అలాగే గంజాయి పండించిన, అమ్మిన మరియు త్రాగే వారి పైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.డి మహేందర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వాంకిడి పోలీస్ స్టేషన్



## శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా జగిత్యాల జిల్లా పరిధిలో శాంతి భద్రతల దృష్ట్యా పోలీస్ యాక్ట్ 1861 అమలు లోకి వచ్చినట్లు ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు తేదీ 01 డిసెంబర్ నుండి 31 డిసెంబర్ వరకు పోలీసుల అనుమతి లేకుండా ధర్నాలు రాస్తారోకోలు నిరసనలు ర్యాలీలు పబ్లిక్ మీటింగులు నిర్వహించరాదని తెలుపుతూ అలాగే డీజేలు వినియోగం ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడవద్దన్నారు శాంతి భద్రతల కోసం ప్రజలు పూర్తిగా పోలీసులకు సహకరించాలని కోరారు




## ఐక్య క్రిస్మస్ సంబరాలకు రండి

**- ఐడిసి చైర్మన్ మువ్వ కు ఆహ్వానం**
**- ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3



కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు ను రావాలని క్యాంప్ కార్యాలయంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హెూలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ అన్నారు. ఏఐసీసీ నాయకులు ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడంతో వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, సలహాదారులు తేల్లూరి సంజీవరావు, సుందర్ రాజు, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
దంతాలపల్లి గ్రామంలో అభివృద్ధి పనులను చేయడానికి నన్ను గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వీరబోయిన కిషోర్ కుమార్ తెలిపారు. గ్రామంలోని అన్ని అభివృద్ధిలో ఆదర్శంగా పని చేస్తానని అన్నారు. ప్రతీ సమస్యపై చర్చించుకోవాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పూర్వం మా తాతల నుంచి సర్పంచి, ఉపసర్పంచ్ పదవులను అభ్యసించి గ్రామ అభివృద్ధికి తోడ్పడిన విధానాన్ని ఆదర్శంగా తీసుకుని వాళ్ళ ఆదర్శం తో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను గెలిపించి ఆదరించాలని ప్రజలను కోరారు. గతంలో ఎంపీటీసీగా గెలిచినా.. ప్రభుత్వం నుంచి నిధులు అందక అభివృద్ధి చేయలేకపోయానని సర్పంచి గెలిస్తే మిగిలిపోయిన పనులను అభివృద్ధి చేస్తానని ప్రజలను కోరుతున్నారు.



## 9 న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు రండి

**- మంత్రి పొంగులేటి కు ఆహ్వానం**
**- ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్**



మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
కల్లూరులో డిసెంబర్ 9న జరిగే ఐక్య క్రిస్మస్ సంబరాలకు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని రావాలని నారాయణపురం తన నివాస గృహంలో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్ తన బృందముతో ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ ఐక్య క్రిస్మస్ సంబరాలకు అంతర్జాతీయ సువార్తికులు యంగ్ హెూలీ టీం వ్యవస్థాపకులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారనీ తెలిపారు. ఏఐసీసీ నాయకులు ప్రేమ పూర్వక ఆహ్వానాన్ని అందించడంతో వారు సానుకూలంగా స్పందించి క్రిస్మస్ సంబరాలకు వస్తానని వారు చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు టి ఎబినేజర్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ దయాకర్, ప్రధాన కార్యదర్శి మోదుగు జాన్ పరంజ్యోతి, సలహాదారులు తేల్లూరి సంజీవరావు, సుందర్ రాజు, సమర్పణ పాల్, జీవన్ కుమార్, ఐక్య క్రిస్మస్ సంబరాల కోశాధికారి ఆదూరి రాజశేఖర్ పలువురు పాల్గొన్నారు.

## అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరికలు



మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3
ఈరోజు అక్కన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ నుంచి దాసరి కృష్ణ జంగంపల్లి రాంబాబు బండి నవీన్ జంగపల్లి శివ మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరిమల రాజు కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరినారు వారు బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై దేశ భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలను శ్రీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు బిజెపిలో చేరడం మాకు ఎంతో సంతోషం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతగానో అభివృద్ధి పనులను అందిస్తున్న పార్టీ అని వారు ఆశ బావ వ్యక్తపరుస్తూ సంతోషంగా ఈరోజు బిజెపిలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ మడక రవికుమార్. బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ కర్నాకంటీ శ్రీశైలం. నూనావత్ మోహన్ నాయక్. గూగులోతు తిరుపతి నాయక్ .తీగల చంద్రం. సలేంద్ర తిరుపతి. బత్తిని జీవను. కోమటి శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ ఇటుకల రాజశేఖర్. జన్నారపు విష్ణు. జంగపల్లి యాదగిరి. మిట్టపల్లి కుమార్. జిల్లా కనుకయ్య. దూలం మల్లేశం. మిట్టపల్లి సత్యనారాయణ తంగళ్ళపల్లి రాహుల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





- ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ అగ్రగామిగా ఎదుగుదల.. సీఎం రేవంత్ రెడ్డి
- పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్ఫూర్తితో పని చేస్తున్నాం
- సీతారామ ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3

కొత్తగూడెం : ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘురాం రెడ్డిలతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు. కొత్తగూడెంలో నెలకొల్పిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతుకు ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గతంలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందల ఎకరాల భూమి రైతులు ఇస్తే స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఉపాధి లభించడంతో మొట్టమొదటిసారి తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడింది పాల్వంచ ప్రాంతంలోనని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ఈ ప్రాంతం అందించిందని అన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఈ విశ్వ విద్యాలయానికి పెట్టుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం అభివృద్ధి చెందడానికి ఎడ్యుకేషన్, ఇరిగేషన్ పాలసీ అమలు చేశారని, ప్రస్తుతం దేశంలో ఉన్న గొప్ప విశ్వ విద్యాలయాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఆనాటి ప్రధానమంత్రినెహ్రూ ప్రారంభించినవి అని అన్నారు. బాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకు, శ్రీశైలం నుంచి శ్రీరామ్ సాగర్ వరకు నీటి పారుదల ప్రాజెక్టులను జవహర్ లాల్ నెహ్రూ నిర్మించారని తెలిపారు. దేశం మొదటి ప్రధాని స్ఫూర్తితో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ తెలంగాణను దేశ పటం మీద మొదటి స్థానంలో నిలుపుతుందని తమ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను గుర్తించి వాటి మీద పరిశోధనలు జరగాలని ఎర్త్ యూనివర్సిటీ కొత్తగూడెంలో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కొత్తగూడెంకు వైద్య కళాశాల, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం వంటి గొప్ప విద్యాలయాలను ఖమ్మం జిల్లాకు అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు. గోదావరి, కృష్ణ జలాలు ఖమ్మం జిల్లాకు వస్తాయని, ఇక్కడ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల పొలాలకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందని, సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు పెండింగ్ ఉన్న మిగిలిన అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. రాష్ట్ర పాలనకు ఆయువు పట్టు ఖమ్మం జిల్లాలో ఉందని, ఇక్కడ మంత్రులు అనుకుంటే సాధించలేనిది ఏమీ ఉండదని అన్నారు. ప్రజలకు రేషన్ కార్డు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు ఇటువంటి అనేక కార్యక్రమాలను ఖమ్మం జిల్లా నుంచి ప్రారంభించామని అన్నారు. భద్రాద్రి శ్రీ రామ చంద్రుని సాక్షిగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. ప్రజలు వేసిన ఓటు ఫలితంగా రెండు సంవత్సరాల కాలంలో మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో మంచి అభ్యర్థులను, పని చేయగలిగే వారిని ఎన్నుకోవాలని, డబ్బులకు మద్యం బాటిళ్లకు, ప్రలోభాలకు లొంగవద్దని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ 8, 9 తేదీలలో జరిగే తెలంగాణ విజయోత్సవాలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన మంత్రులను ఆహ్వానించేందుకు ఢిల్లీ వెళుతున్నానని, మరోసారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వస్తానని, ఇక్కడ ప్రజలు అందించే ప్రేమ పూర్వకమైన స్వాగతం తనకు చాలా ఉత్సాహాన్ని ఇస్తుందని సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేస్తుందని, భూమి పరిసరాలు, భూమి లోపల ఉన్న ఖనిజాల గురించి విశ్వవిద్యాలయంలో పరిశోధనలు జరుగుతాయని, ప్రపంచానికి జ్ఞానాన్ని అందించే విద్యాలయం లకు నేడు తొలి అడుగు వేసామని అన్నారు. దేశానికే దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి అవసరమైన వసతులు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో వినూత్న విశ్వవిద్యాలయాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కేటాయించి నందుకు ప్రజల తరపున సీఎంకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం జిల్లాకు గోదావరి జలాలు, విద్యుత్ కేంద్రం రావాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసేందుకు అదనంగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెంకు విమానాశ్రయం ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్నామని, ప్రజలు పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి తమ ఆశీర్వాదాలు అందించాలని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, 800 మెగా వాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఇటీవల క్యాబినెట్ ఆమోదం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విద్యా చందన, వేణుగోపాల్, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పై ఆవులు లోడుతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3



పెనుబల్లి మండల పరిధిలోని సీతారామపురం హైవే వద్ద ఆవుల లోడుతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తా కొట్టింది సత్తుపల్లి వైపునుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఆటో సీతారామపురం ఎగ్జిట్ పాయింట్ వద్ద రోడ్డు పై ఉన్న ధాన్యం కుప్పను తప్పించే ప్రయత్నం లో ఆటో బోల్తా కొట్టింది దీంతో ఆటోలో ఉన్న ఆవులకు తీవ్ర గాయాలయ్యాయి ఆటోలో ఉన్న స్పేర్ టైర్ పక్కనే వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు కి తగిలి తీవ్ర గాయాలయ్యాయి క్షతగాత్రుడిని స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు వి యమ్ బంజర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేశారు

# మంత్రి గారికి వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3



గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు హుస్నాబాద్ పర్యటనలో వారు హుస్నాబాద్ ప్రాంత ప్రజలను కరీంనగర్లో కలుపుతానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలను కోరుతూ రేపు హుస్నాబాద్ రానున్న సందర్భంగా హుస్నాబాద్ ప్రజల ఆకాంక్షను మరోసారి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకె వెళ్లేందుకు గాను ఈరోజు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది వినతి పత్రం సమర్పించిన వారిలో హుస్నాబాద్ పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, హుస్నాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, ఎస్టి మోర్చామాజీ జిల్లా అధ్యక్షుడు సునావత్ మోహన్ నాయక్ హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు గుత్తికొండ విద్యాసాగర్, హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు వెల్దండ రాజేంద్రప్రసాద్, హుస్నాబాద్ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి తగరం లక్ష్మణ్, సీనియర్ బిజెపి నాయకులు పోలోజు రవీందర్ , బాలరాజు, వినతి పత్రం పై సంతకాలు చేసిన వారిలో స్ఫూర్తి స్వచ్ఛంద అధ్యక్షులు పందిళ్ళ శంకర్, వడ్డేపల్లి మల్లేశం

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ ఆటల పోటీల నిర్వహణ పై సమీక్ష

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3




సింగరేణి : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవము సందర్భంగా బుధవారం ఉదయం 10.00గంటలకు కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ నందు దివ్యాంగ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మంగళవారంన సంబంధిత అధికారులతో బుధవారం నిర్వహించపోయే దివ్యాంగుల ఆటల పోటీల నిర్వహణ కార్యక్రమమునకు కావలసిన పనులను పూర్తి చేయాలని అలాగే దివ్యాంగ ఉద్యోగులు కొత్తగూడెం ఏరియా పరిధిలోని దివ్యాంగ పిల్లలు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పత్రికా ముఖంగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు కోరారు.

# వీడియో కాన్ఫరెన్స్ లో సాధారణ పరిశీలకులతో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అదనపు కలెక్టర్లు విక్టర్ సమావేశం..

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమీక్షించేందుకు మంగవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధ్యక్షతన నిజామాబాద్, కామారెడ్డి, ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారులుసంబంధిత జిల్లాల పోలీస్ కమిషనర్లు జిల్లా ఎస్పి ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సాధారణ పరిశీలకులు సత్యనారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ ఎన్నికల నోటిఫికేషన్ అమలు గ్రామ పంచాయతీల రెండవ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ప్రతి దశలో చేపట్టాల్సిన చర్యలు. నామినేషన్, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్ , లెక్కింపు ప్రక్రియల పై దిశా నిర్దేశాలు. నిర్వహణ, ఏర్పాట్లుపోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిబ్బంది నియామకం. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనరీ సరఫరా. సురక్షిత రవాణా , నిల్వ విధానం. చట్టం-వ్యవస్థ భద్రతా చర్యలు సున్నిత అత్యంత సున్నిత ప్రాంతాల గుర్తింపు. పోలీస్ బందోబస్తు, రూట్ మ్యాప్స్ రాండమ్ విధుల నియామకం ఊహించదగిన సమస్యల నివారణకు ముందస్తు చర్యలు. ప్రవర్తనా నియమావళి (ఎం.సి.సి.) అమలు అభ్యర్థులు, రాజకీయ నాయకుల ప్రచార కార్యక్రమాలపై పర్యవేక్షణ. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తక్షణ చర్యలు. సోషల్ మీడియా మానిటరింగ్. పోస్టల్ బ్యాలెట్ పై సూచనలు గ్రామ పంచాయతీల రెండవ సాధారణ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగం జిల్లాలో చేపడుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పోలీస్ బందోబస్తు, ఎస్.ఎస్.టి. ఎఫ్.ఏ.టి.టీముల విధులు నిర్వహిస్తున్నారన్నారు. - పోస్టల్ బ్యాలెట్ గ్రామ పంచాయతీల రెండవ సాధారణ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పలు సూచనలు చేశారు - పోస్టల్ బ్యాలెట్‌కు అర్హులు:సర్వీస్ ఓటర్లు,సభ్యులు ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది గ్రామ పంచాయతీ ఎన్నికలకు



కేటాయించిన మొదటి సిరీస్ నుండే పోస్టల్ బ్యాలెట్ పేపర్లు జారీ చేయబడతాయి. -సర్పంచ్ వార్డ్ సభ్యుల ఎన్నికలకు స్టేజ్-2 ఆరో: ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది అత్యవసరం: అభ్యర్థిత్వ ఉపసంహరణ గడువు ముగిసిన 24 గంటలలోపు సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ తప్పనిసరిగా పంపాలి. ఆర్వో లు ముందుగానే ఫారం స్టాంప్, సర్వీస్ ఓటర్ల మార్కుడు కాపీ సిద్ధం చేసుకోవాలి. పోస్టల్ బ్యాలెట్ వెనుక వైపు , కౌంటర్ ఫాయిల్ పై ఆర్వో ఫేస్ స్మైలీ ను రెండు చోట్ల తప్పనిసరిగా ముద్రించాలి. ఫారం ఎక్స్ ఎక్స్ లో పోటీచేయు అభ్యర్థుల పేర్లు వారి గుర్తుల క్రమంలో నమోదు చేయాలి మరియు పోస్టల్ బ్యాలెట్ తిరిగి చేరాల్సిన తేది సమయం స్పష్టంగా పేర్కొనాలి. "పోస్టల్ బ్యాలెట్ జారీ ప్రక్రియలో జాప్యం జరగకుండా అధికారులు కర్తవ్యబద్ధంగా వ్యవహరించాలి. సర్వీస్ ఓటర్ల ఓటు హక్కు పరిరక్షణ అత్యంత ముఖ్యము."అని కలెక్టర్ తెలిపారు.

29

# కాంగ్రెస్ లో చేరిన నాగారం మాజీ సర్పంచ్ లు బానోతు రాజా,మంగమ్మ

-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

మేకర్తిదినపత్రిక డిసెంబర్ 3



పాల్వంచ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు బానోత్ రాజా,బానోతు మంగమ్మ బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నాగారంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుకాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం-కొత్వాల తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని కొత్వాల అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా చూడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వీసంశెట్టి శ్రీనివాసరావు,ముత్యాల మంగయ్య,జలగం నుమంతయ్య,జలగం బాబురావు,మెంటం రాము,జలగం ఈశ్వరయ్య,సుధాకర్,చౌగాని నాగేశ్వరరావు,బానోతు వినయ్, బానోతు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



# శివ వైబ్స్ క్రియేట్ చేస్తున్న నాగ్


అక్కినేని నాగార్జున నటించిన ఐకానిక్ మూవీ శివ ఇటీవలే గ్రాండ్‌గా రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. రీరిలీజ్‌లో సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంది శివ. ఇక మరోసారి శివ సినిమా నాటి వైబ్స్ క్రియేట్ చేస్తున్నాడు నాగార్జున. చైన్ బ్రాస్‌లెట్‌ను అరచేతిలో మడిచి పట్టుకున్న నాగార్జున బ్లాక్ డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే గాగుల్స్‌తో స్టైలిష్‌గా రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌పై కూర్చొని కెమెరాకు ఫోజులిచ్చాడు. అయినప్పటికీ అతడి చరిష్మా శాశ్వతమైనది.. సొగసైనది..మరపురానిది..' అనే క్యాప్షన్‌తో పోస్ట్ చేసిన తాజా స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆరు పదుల వయస్సు దాటినా కుర్ర హీరోలకు ఏ మాత్రం తగ్గేదేలే అంటూ తాజా స్టిల్స్‌తో చెప్పకనే చెప్పేస్తున్నాడు నాగార్జున.ఈ ఏడాది కుబేర, కూలీ సినిమాలతో సూపర్ హిట్స్ అందుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున. నాగార్జున ప్రస్తుతం కెరీర్‌లో ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచిపోయే 100వ ప్రాజెక్ట్‌పై వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని నాగార్జున 2026 మే నెలలో సమ్మర్ కానుకగా అభిమానుల ముందుకు తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే వార్తలు రాగా.. నాగార్జున టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# గోవాలో 20న అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

## ఆరంభ వేడుకల్లో బాలయ్యకు సన్మానం



ఒకప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తెలుగు వారికి సరైన ప్రాధాన్యత లభిస్తుండేది కాదు. కానీ ఇప్పుడు కాలం మారింది. యావత్ భారత సినీ రంగం తెలుగు వారివైపు ఆసక్తిగా చూస్తున్నాయి. తెలుగు సినిమాలే ఇవాళ జాతీయ స్థాయిలో దిశా నిర్దేశర చేస్తున్నాయి. అంతర్జాతీయ యవనికపై భారతీయ సినిమా సత్తాను చాటుతోంది కూడా తెలుగు సినిమాలే! ఈ నేపథ్యంలో తెలుగు సినిమా రంగానికి చెందిన కథానాయకులకు, దర్శకులకు అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తగిన గుర్తింపు లభిస్తోంది. ఆ మధ్య మెగాస్టార్ చిరంజీవిని ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికపై ఘనంగా సత్కరించారు. ఇప్పుడు నందమూరి బాలకృష్ణను సత్కరించబోతున్నారు. నవంబర్ 20న గోవా లో 56వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభం కానుంది. ఈ ఆరంభ వేడుకల్లోనే బాలకృష్ణను ఘనంగా సత్కరించబోతున్నారు. ఐదు దశాబ్దాల పాటు నందమూరి బాలకృష్ణ తెలుగు సినిమా రంగంలో హీరోగా రాణిస్తున్నారు. నందమూరి తారక రామారావు నట వారసుడిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టిన బాలకృష్ణ మడమ తిప్పకుండా యాభై సంవత్సరాలు ముందుకు సాగుతున్నారు. ఎన్నో బ్లాక్ బస్టర్స్ ను తన ఖాతాలో వేసుకున్నారు. తెలుగు సినిమా రంగానికి ఆయన చేసిన సేవల కారణంగా ఈ సత్కారం జరుగబోతోంది. కేంద్ర ప్రభుత్వ అత్యున్నత గౌరవాల్లో ఒకటైన పద్మభూషణ్ పురస్కారాన్ని సైతం బాలకృష్ణ ఇటీవల అందుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్‌గా క్యాన్సర్ చికిత్స, పరిశోధన రంగంలో బాలకృష్ణ విశేష సేవలను అందిస్తున్నారు. అదేవిధంగా, మూడు సార్లు హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజాసేవలో పదేళ్లకు పైగా కీలక పాత్ర పోషిస్తున్నారాయన.



# నా ఫొటోలతో ఫేక్ సోషల్ అకౌంట్లు

## సైబర్ మోసాలపై నటి అదితి రావు హైదరీ ఆందోళన

నటి అదితి రావు హైదరీ సోషల్ మీడియాలో తన పేరుతో జరుగుతున్న మోసాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పలు దేశీయ, పాన్ ఇండియా ప్రాజెక్టులతో బిజీగా ఉన్న అదితి, పెళ్లి తర్వాత కూడా తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని నిరూపిస్తూనే ఉంది. తరచూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె, తాజాగా వాట్సాప్‌లో తన ఫోటోలను ఉపయోగిస్తూ ఫేక్ అకౌంట్లు సృష్టిస్తున్నారని వెల్లడించారు. అదితి షేర్ చేసిన స్క్రీన్‌షాట్‌లో, ఒక వ్యక్తి ఆమె పేరు, ఫోటోలను ఉపయోగిస్తూ ఫోటోగ్రాఫర్లకు ఫోటోషూట్ల పేరుతో మెసేజులు పంపుతున్నట్లు కనిపించింది. ఈ విషయం తెలిసిన వెంటనే ఇన్‌స్టాగ్రామ్‌లో క్లారిటీ ఇస్తూ అభిమానులను అప్రమత్తం చేశారు. ఈ రోజు కొంతమంది నాకు చెప్పిన విషయాన్ని మీతో పంచుకుంటున్నాను. వాట్సాప్‌లో నా ఫోటోలను ఉపయోగిస్తూ ఎవరో 'ఫోటోషూట్' కోసం మెసేజులు పంపుతున్నారు. అవి నేను పంపినవి కావు. నేను ఎప్పుడూ నా పర్సనల్ నంబర్‌ను వర్క్ కోసం ఉపయోగించను. నా అధికారిక పనులు అన్నీ నా టీమ్ ద్వారానే జరుగుతాయి. అలాంటి మెసేజులు వస్తే వెంటనే నా జీసరఞనీనిని।ఞటి టీమ్‌కి తెలియజేయండి. నాకు ఎప్పుడూ అండగా నిలిచే అభిమానులకు ధన్యవాదాలు, అని అదితి పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇటీవల పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా ఫేక్ అకౌంట్లతో మోసాలకు గురవుతున్న సందర్భంలో, ఇప్పుడు అదితి పేరు, ఫోటోలతో కూడా మోసగాళ్లు దోపిడీకి ప్రయత్నాలు చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అభిమానులు, ఫోటోగ్రాఫర్లు ఇలాంటి నకిలీ మెసేజులను నమ్మవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇక అదితి రావు హైదరి కొద్ది రోజు క్రితం సిద్దార్థ్‌ని ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ జంట ప్రస్తుతం వైవాహిక జీవితంతో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేస్తూ దూసుకుపోతుంది.



# వచ్చే ఏడాది పెళ్లి పీటలు ఎక్కబోతున్నా


## తిరుమలలో నటుడు సాయిదుర్గతేజ్ వెల్లడి

మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం విఐపీ బ్రేక్‌లో ఆయన స్వామిని సేవించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వచ్చే ఏడాది తన పెళ్లి జరుగుతుందని క్లారిటీ ఇచ్చారు. ఎన్నో రోజులుగా పెళ్లిపై వస్తున్న రూమర్‌లకు చెక్ పెట్టారు తేజ్.'చక్కని సినిమాలు, మంచి జీవితం ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు తిరుమల వచ్చాను. కొత్త సంవత్సరం వస్తున్న తరుణంలో శ్రీవారి ఆశీస్సులు కావాలని దర్శించుకున్నాను. వచ్చే ఏడాదిలో నేను నటించిన 'సంబరాల ఏటిగట్టు' విడుదలవుతుంది. ప్రేక్షకులు, అభిమానులు ఆదరిస్తారని ఆశిస్తున్నా' అన్నారు. పెళ్లిపై వస్తున్న రూమర్లపై ఓ జర్నలిస్ట్ ప్రశ్నించగా.. 'వచ్చే ఏడాదిలోనే నా పెళ్లి ఉంటుంది' అని సమాధానమిచ్చారు తేజ్. 'సంబరాల ఏటిగట్టు' చిత్రాన్ని రోహిత్ కె.పి. తెరకెక్కిస్తున్నారు. ఐశ్వర్య లక్ష్మి కథానాయిక. 'తన జీవితంలో చాలా ముఖ్యమైన సినిమా ఇదని, అందరి అంచనాల్ని అందుకునేలా కష్టపడుతున్నానని సాయితేజ్ ఇటీవల ఓ వేదికపై తెలిపారు.

# పుష్పను పోలిన మలయాళీ మూవీ విలాయత్ బుద్ధ

## సంబంధం లేదన్న పృథ్వీరాజ్ సుకుమారన్

పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న చిత్రం 'విలాయత్ బుద్ధ' మూవీలో పృథ్వీరాజ్ డబుల్ మోహన్ అనే పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. అందులో ఈ హీరో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో కనిపించారు. దీంతో ఈ సినిమా 'పుష్ప'ను ప్రేరణగా తీసుకొని రూపొందించారంటూ వార్తలు మొదలయ్యాయి. తాజాగా ఆ వార్తలపై పృథ్వీరాజ్ స్పందించారు. పుష్ప సినిమా రాకముందే 'విలాయత్ బుద్ధ'ను ప్రారంభించాం. కానీ, ఈ చిత్రం రాక ఆలస్యమైంది. మేం దీని ప్రణాళికలు వేసుకున్నప్పటికి ఎర్రచందనం స్మగ్లింప్‌పై ఒక్క సినిమా కూడా రాలేదు. నిర్మాణంలో ఉందని కూడా తెలీదు. దురదృష్టవశాత్తూ 'విలాయత్ బుద్ధ' పూర్తికావడానికి ముందే పుష్ప రెండు భాగాలు వచ్చి సంచలనం సృష్టించాయి. ఈ రెండు చిత్రాలు స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంతో తెరకెక్కడంతో రెండూ ఒకేలా అనిపిస్తున్నాయి. కానీ, డబుల్ మోహన్ పాత్రకు పుష్పకు ఎలాంటి సంబంధం లేదని పృథ్వీరాజ్ తెలిపారు. జయన్ నంబియార్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కింది. అనుమోహన్, ధ్రువన్, వినోద్‌థామస్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎవరు వచ్చారు? మాస్ ఎంట్రీలో వస్తున్నాడే మన హీరో డబుల్ మోహన్.. అతనొక దొంగ. ఇక్కడ చాలామంది అతన్ని శాండల్ మోహన్ చిన్న వీరప్పన్ అని పిలుస్తారు అంటూ సాగిన ట్రైలర్ హీరో మాస్ యాక్షన్ సన్నివేశాలతో ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com